నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# జనగామ

మంగళవారం 28 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 28, 2023 | JANAGAON | పేజీలు : 8 PAGES

## అభివృద్ధి జరగాలంటే నాగజ్యోతిని గెలిపించండి

- గాడిదకు గడ్డి వేసి ఆవుకు పాలు పిండితే ఎలా?
- యుద్ధం చేయాలంటే కత్తి ఇవ్వాల్సిందే..
- సీతక్క తల్లిదండ్రులకు పోడు పట్టా
- ములుగులో వందశాతం గెలుపు బీఆర్ఎస్‌దే..
- కమలాపురం బిల్టు ఫ్యాక్టరీని తెరిపిస్తాం
- ఏటూరునాగారంలో బస్‌డిపో ఏర్పాటు చేస్తాం

8


ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పక్కన అభ్యర్థి బడే నాగజ్యోతి, మంత్రి సత్యవతి రాథోడ్



## నేడు నగరానికి సీఎం కేసీఆర్

- కేఎంసీ మైదానంలో వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభ
- లక్ష మందితో సభ నిర్వహణకు ప్లాన్
- సభా ప్రాంగణంలో ఏర్పాట్లు పూర్తి
- ఎల్‌బీ కళాశాలలో హెలిప్యాడ్ నిర్మాణం
- పరిశీలించిన చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్యే నన్నపునేని

2


కేఎంసీ గ్రౌండ్‌ను పరిశీలిస్తున్న చీఫ్ విప్ దాస్యం, మేయర్ సుధారాణి, కుడా చైర్మన్ సుందర్‌రాజ్

# కాంగ్రెస్ వస్తే మళ్లీ వలసలే..



### గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

- ధరణి లేకుంటే భూములకు భద్రత ప్రశ్నార్థకం
- పెరిగిన భూముల ధరలు మళ్లీ పతనం
- కరెంటు లేకుంటే గణనీయంగా తగ్గిపోనున్న సాగు విస్తీర్ణం
- ఎత్తిపోతల పథకాలకు మంగళం?
- ధైర్యంగా బతుకుతున్న రైతులు ఆగం
- అన్నిరంగాలు.. అందరిపైనా ప్రభావం

- మధ్య పేజీలో

స్వయానా కర్షకుడైన సీఎం కేసీఆర్, గడిచిన పదేళ్ల కాలంలో వ్యవసాయ రంగానికి ఊతమిచ్చేందుకు అనేక సంస్కరణలు చేశారు. రైతులకు వివిధ పథకాలు అందించి చేయూతనిచ్చారు. దీంతో రైతులంతా సాగువైపు మళ్లి, పంటల విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. నాడు విలువ లేని భూములకు సైతం నేడు ఎంతో 'విలువ' వచ్చింది. సాగునీటి వనరులు పుష్కలంగా అందుబాటులోకి వచ్చి భూముల ధరలు అమాంతం పెరగడంతో రైతుల్లో ధీమా వచ్చింది. ఇంత గుండెనిబ్బరంతో ఉన్న ఉన్న భూములను మళ్లీ కాంగ్రెస్ చేతిలో పెడితే అంతా ఆగమవుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రణాళికలతో పటిష్టం చేసిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 'హస్తా'న్ని అందలమెక్కిస్తే భూముల ధరలు పతనం కావడం ఖాయమని, ఎత్తిపోతల పథకాలు నిర్లక్ష్యానికిగురై సాగునీరు అందదని, ఫలితంగా రైతుల్లో మనోధైర్యం సన్నగిల్లుతుందని, మళ్లీ అన్నదాతలు ఆత్మహత్యల బాటపట్టే ప్రమాదముందని, ఇలా అన్ని రంగాలు, అందరిపైనా ప్రభావం పడి వ్యవస్థ మొత్తమే గాడితప్పుతుందనే వాదనలు వస్తున్నాయి.

- జనగామ, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ)

## కాంగ్రెస్ వలస పక్షులను నమ్మొద్దు

- సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలు
- పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు నా కుటుంబ సభ్యులు
- ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాం
- అందరి ఆత్మీయతతో భారీ మెజార్టీతో గెలుస్తా
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

2లో


మాటేడులో అభిమానులు అందించిన కత్తిని విజయ సంకేతంగా చూపుతున్న మంత్రి ఎర్రబెల్లి. చిత్రంలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావు

## నా స్థిర నివాసం జనగామలోనే..

- పెద్దసారు దగ్గర పైసలు తెచ్చి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా..
- బతుకమ్మకుంట, రంగప్పచెరువును ఆహ్లాద కేంద్రాలుగా అభివృద్ధి చేస్తా
- కుల సంఘాలకు భవనాలు, కమ్యూనిటీహాళ్లు నిర్మించి ఇస్తా
- కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలి
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

6లో


పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి